# జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు



జెంట్స్ రెడీమేడ్స్

సూటింగ్స్ & షర్టింగ్స్

షర్ట్స్, ట్రౌజర్స్, జీన్స్, కుర్తా సెట్స్, టీ-షర్ట్స్

విమల్ జంక్షన్

కావువీధి :: నెల్లూరు, ఫోన్: 25420


# కోట్ల ఆరాటం ఫలించేనా ?

ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి ఇంకా తన పదవిలో కుదురు కోలేదు. లాంఛన ప్రాయపు పలకరింపులు, అభినందనలతోనే ఆయన సమయం సరిపోతున్నది. అభిమానులు ఒకప్రవాహం వలె వచ్చి అభినందనలందజేస్తున్నారు. అధికారులతో పరిచయాలూ ఇంకొక ప్రక్క జరుగుతున్నాయి. దాదాపు పదేళ్ల క్రితం రాష్ట్రం వదలి వెళ్లడంతో సెక్రటేరియట్‌లోని పలువురు సీనియర్ ఐఎఎస్ అధికారులు ఆయనకు కొత్తవారే! వివిధ శాఖల సమావేశాలు నిర్వహించడం ద్వారా అధికారులతో, అటు వారివారి శాఖల పనితీరుతో సంబంధాలు నెలకొల్పు కొంటున్నాడాయన. మంత్రివర్గ సమావేశంలో కాని, అధికార్లతో ముచ్చట్లలో కాని విజయ భాస్కరరెడ్డి సంభాషణా శైలి ఆదర్శప్రాయంగా వుంది. అవినీతికి ఆస్కారం లేని పరిపాలన సాగించాలని ఆయన కోరుతున్నారు. ఎవరిపై నైనా

**పార్టీ ప్రతిష్ట పెంచడానికి అవినీతికి దూరంగా వుండడంతో పాటు, ఆకర్షణీయ పథకాలు ప్రవేశ పెట్టాలని సంకల్పిస్తున్నారు! మంత్రులు, అధికారులు ఆయనకు సహకరిస్తారా ?**

అవినీతి ఆరోపణలు వస్తే చర్యతీసుకుంటానని, ఆ తర్వాత బాధపడి లాభం లేదని నిర్మొగ మాటంగా చెప్తున్నాడు. అధికారులనూ అట్లానే హెచ్చరిస్తున్నారు.

1982లో వలె 1994లోనూ తన చేతుల మీదుగా తెలుగు దేశానికి అధికారం అప్పగించే దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడ కూడ దన్నది ఆయన తాపత్రయం. అందుకు ఇప్పటి నుంచే ఒక ప్రణాళిక ప్రకారం పనిచేసి ప్రజలలో పార్టీ ప్రతిష్టను పెంచాలని ప్రయత్నిస్తున్నాడు. నిజాయితీతో కూడిన సమర్థవంతమైన ప్రభుత్వాన్ని నడపమని పివి కూడా చెప్పారట. ముందుగా తను, తన ప్రభుత్వము అవినీతికి దూరంగా వున్నామన్న అభిప్రాయాన్ని ప్రజలలో కల్పించగల్గితే తప్ప ఏదీ సాధించ లేమన్నది విజయభాస్కరరెడ్డి ఆలోచన.

సబ్సిడీ బియ్యం పథకం, గృహనిర్మాణం వంటి జనాకర్షక పథకాల విషయం లోను కొత్త ముఖ్యమంత్రి చాలా ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. అయితే సబ్సిడీ బియ్యం పథకమే ఆయనకు కొరుకుడు పడడంలేదు. జనార్ధనరెడ్డి కోత పెట్టి, రేటు తగ్గించినా ఆ పథకం రాష్ట్ర ఖజానా నుంచి ఏటా 500 కోట్లవరకు తినేస్తున్నది. ఇప్పుడు ధర తగ్గించి, రేషన్ పెంచితే కనీసం వెయ్యికోట్లు కావాలి! అసలే సారాయిలో ఆదాయం తరిగిపోయే పరిస్థితులేర్పడినప్పుడు . ఇన్ని వందల కోట్లు ఎక్కడ నుంచి తేవాలి? మొత్తం రాష్ట్ర ప్రణాళిక బడ్జెట్‌ను దానికి తరలించినా సరిపోయేట్లు కన్పడడం లేదు. ఈ సమస్యను ఎట్లా పరిష్కరించ బోతాడో చూడాలి!

రాజకీయంగానూ, విజయ భాస్కరరెడ్డికి అనుకూల పవనాలు వీచడం లేదు. ఎమ్మెల్యేలలో ఆయన స్వంత వర్గం చాలా చిన్నది. కొత్తగా ఎన్నికైన పలువురు యువ శాసన సభ్యులతో ఆయనకు ముఖపరిచయం కూడా లేదు. జనార్ధనరెడ్డి మద్దతుతోనే ఆయన ఇప్పుడు మనుగడ సాగించాలి. వర్గరాజకీయాలలో మునిగి తేలే విజయభాస్కరరెడ్డి వంటి వారికి అది

కొరవ 7 పేజిలో


సూర్యా బార్ అండ్ రెస్టారెంట్

సుబేదారుపేట రోడ్డు, నెల్లూరు

శుభప్రారంభం

16 అక్టోబరు 1992

ఉదయం 9.45 గంటలకు

ప్రారంభకులు

శ్రీ మాగుంట సుధాకరరెడ్డి

ఇంత మంచి బార్

ఇంకెందు వెదికి చూచినా

మీకు కన్పడదు.

ఇంత రుచికరవంటకాలు,

ఇంకెక్కడ తినాలన్నా

మీ కోరిక తీరదు!

ఇన్ని మాటలు చెప్పడమెందుకు —

ఒకసారి వచ్చి మీరే చూడండి!

Surya

A/C BAR & RESTAURANT

15/130, SUBEDARPET ROAD, NELLORE.

నెల్లూరులో నామనమున్నది అని ఆశ్చర్యపోకుంటే, అప్పుడడగండి.

పత్రికలలో బ్రహ్మాండమైన ప్రచారార్భాటం: పల్లెల్లో సారా ప్రవాహం మాత్రం యధాతథం!

# నిర్వీర్యమై పోతున్న సారాయి ఉద్యమం

ఈ మాటంటే నిష్ఠూరాలాడి. నించిలిస్తారు కాని జిల్లాలో సారాయి వ్యతిరేకోద్యమం రాజకీయ పార్టీల ఫుణ్యమా అని నిర్వీర్యమై పోతుందనటం వాస్తవం. ఎవరెంత ఉలిక్కి పడినా, ఆవేశం ప్రదర్శించినా అది నిజం.

ఈ ఉద్యమం ప్రారంభమైంది-

> ఉద్యమ ధ్యేయం త్రాగుడు మాన్పడమా, కాపుడు సారాయి అమ్మకమా? ఎవరి కోసం ఈ ఆందోళన?

సారాయి దుర్వసనాన్ని తమ కుటుంబాల నుంచి తరిమివేయడానికి; కాని ఇప్పుడు ఉద్యమం నడుస్తున్నది- నాయకుల ఇళ్ల నుంచి రాజకీయ నిరుద్యోగ పిశాచిని తరమడానికి! ఉద్యమ లక్ష్యం త్రాగుడు మాన్పడం అయితే, ఆరు నెలల క్రితం మాటగుంటలో ప్రారంభమైన రీతిలోనే ఉద్యమం నడిచి వుండాలి. ఇంటింటా సారాయి త్రాగడం వల్ల కల్గే దుష్ఫలితాల ప్రచారం ముమ్మరంగా జరగాలి; మగవాళ్లలో ఆ దురలవాటు మానే ఆత్మ సంకల్పం కల్పించేందుకు ఆడవాళ్లు ప్రయత్నించి వుండాలి. కాని ఇప్పుడది జరగడం లేదు. నెల్లూరులో కూర్చొని నాయకులు పత్రికా ప్రకటనలు గుప్పించడం, సారాయి వేలంపాటలు జరగకుండా పికెటింగ్‌లు జరపడం, రాజకీయ పార్టీల కార్యకర్తలు ఫూరూరు తిరిగి, పికెటింగ్‌లు ధర్నాలకు జనాన్ని పేకరించడం తప్ప, అసలు సంగతి ప్రక్కన పెట్టారు. దీనిఫలితం సంగతి అందరికీ తెలిసిందే! పల్లె పల్లెనా కాపుడు సారా ప్రవహిస్తున్నది; త్రాగి తందనా లాడే వారి సంఖ్య యధాతథంగా వుంది. ఇది వరకు సారా పాటదారులు ప్రభుత్వానికి వేలకు రెండు కోట్లు కిస్తీ కట్టి, సారాయి కొని, జనానికి అమ్మేవారు; ఇప్పుడా ఇబ్బంది లేదు. తామే తయారు చేసుకొని పైసా పన్ను కట్టకుండా లక్షల వ్యాపారం చేస్తున్నారు. చవకగా సారాయి పోస్తున్నారు. ఏడు రూపాయలిస్తే తప్ప దరకని సారా పొట్లాలు, నాలుగు రూపాయలకే కోరినన్ని లభిస్తుండడంతో సారా ప్రియులకు పండుగగా వుంది. వళ్లు తెలియకుండా త్రాగి రోడ్లలో పడిపోతున్నారు.

ప్రభుత్వ సారా కేంద్రాలపై దాడిచేయడం తప్ప, ఉద్యమకారులు కాపుడుసారా జోలికి పోవడం లేదు. యధేచ్ఛగా పల్లెల్లో అమ్మకాలు సాగుతున్నా పట్టించుకోవడం లేదు. ఏదో ఒక మండల కేంద్రంలో, పత్రికా రిపోర్టర్లు అందుబాటులో వుంటే చాలు, పది పొట్లాలు క్రింద వేసి త్రొక్కడం, ఫోటోలు తీయించి ప్రక్కరోజా వచ్చేట్లు చూడడమే ఉద్యమ కార్యక్రమమై పోతున్నది. ఇది వరకటి వలె కళాబృందాలు పర్యటనలు జరిపి సారా చెడును కళ్లకు కట్టడం లేదు; హరిజనవాడలలో సారా మానమని ప్రబోధించే సభలు, ఇతర కార్యక్రమాలు జరగడం లేదు. ప్రచారానికి, ఆర్భాటానికి మాత్రమే పరిమితమౌతున్నారు.

నెల్లూరులో సారా వేలం పాటలు నిలపమని జరిపే పికెటింగ్‌లకు సారా కాంట్రాక్టర్లు సైతం వాహనాలు ఏర్పాటు చేసి, జనాన్ని తరలిస్తున్నారంటే ఈ ఉద్యమం ఏ దిశలో పయనిస్తుందేది అర్థం చేసుకోవచ్చు.

ఇంకొక వైపు ప్రభుత్వ సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ప్రతికేంద్రంలోనూ రికార్డు స్థాయిలో పొట్లాలు విక్రయిస్తున్నారు. ఇది వరకు ఊరికి ఒక అంగడి వుండేది. ఇప్పుడు వీధికి ఒకటిగా పెరిగాయి. ఎవరు తమ దగ్గరకు వస్తే వారి కల్లా ఎక్సైజ్ శాఖ పొట్లాలు ఇస్తుండడంతో, ఇళ్లలోనే పెట్టి అమ్ముతున్నారు. ఆర్‌టిసి బస్‌లలో గోతం బస్తాలలో సారాయి పొట్లాలు రవాణా అవుతున్నాయి. ఏ ఉద్యమ కార్యకర్తా వాటిని నివారించడానికి ప్రయత్నించడం లేదు. రాపూరు, పొదలకూరు, వెంకటగిరి

కొరవ 8 పేజీలో

# అడుసులో అవార్డు బుచ్చికే!

బుచ్చిరెడ్డి పాలెంలోని బాంబే రోడ్డు వద్ద ఉన్న బస్టాండు అధ్వాన్నంగా ఉంది. చిన్నపాటి వర్షానికి సైతం అక్కడ నీరు నిలిచి ప్రయాణీకులతో పాటు ఆదారిన వెళ్లే పాద చారులూ అనేక ఇబ్బందులు పడుతున్నారు.

వర్షాకాలంలో బురద మయమైన బస్టాండుల మధ్య పోటీ పెడితే బుచ్చి బస్టాండ్ ప్రథమంగా నిలుస్తుంది. గత కొన్ని సంవత్సరాల నుండి ఇదీ దుస్థితికి చేరుకొంటున్నా సంబంధిత అధికారులు పట్టించుకొన్న పాపాన పోలేదు. ఈ రోడ్డు ఇరువైపుల సైడ్ కాలువలు నిర్మించి రోడ్డును మరమ్మత్తులు చేస్తే సమస్య తీరిపోతుంది. ఇకనైన సైడ్ కాల్వలు నిర్మించేందుకు పంచాయితీ అధికారులు రోడ్డు అభివృద్ధి పర్చేందుకు రోడ్ల భవనాల శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటే ప్రజలు సంతోషిస్తారు.

## జిల్లా వార్తలు

### ఎట్టకేలకు జీతాలు

ఎట్టకేలకు బుచ్చి మండలంలో ఆపరేషన్ బ్లాక్ బోర్డు పథకం క్రింద పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఒక నెలజీతం ఇచ్చేందుకు ఎమ్మార్వో అంగీకరించారు. మండల ప్రజాపరిషత్‌కు అదనపు నిధులు రాగానే మిగతా జీతం ఇవ్వగలనని ఆయన యు.టి.యఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీ షేక్. కాలేషాకు హామీ ఇచ్చారు. గత నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వక పోవడం వల్ల ఉపాధ్యాయులు తీవ్రంగా బాధలు పడి పలువురు జిల్లా అధికారులను ఆశ్రయించగా డి.డి.ఓ. చొరవతో ఒక నెల

కొరవ 12 పేజీలో

# ఉత్తర క్రియలు



స్వాతంత్ర్య సమరయోధుడు

## వంటేరు వరదారెడ్డి గారు

బ్రాహ్మణక్రాక, జలదంకి మండలం, నెల్లూరు జిల్లా

10.10.92 తేదీ శనివారం పరమ పదించినారు.

వారికి దైవ సన్నిధిలో చిరశాంతి కలుగాలని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

### ఉత్తర క్రియలు

22-10-92 గురువారం బ్రాహ్మణక్రాకలో మా స్వగృహమున జరుగును. బంధు మిత్రులు తెలియగోరుతాము.

కుమారులు కోడళ్ళు: వంటేరు గోపాలురెడ్డి M.Tech. -ఇందిరమ్మ
డాక్టర్ వంటేరు దశరథరామిరెడ్డి M.B.,B.S.-ప్రసూనలత

భార్య:సీతారామమ్మ

కుమార్తెలు-అల్లుళ్ళు:వి. సీతారామమ్మ -నరసింహారెడ్డి
డి. తులశమ్మ-సీతారామరెడ్డి, పి. లక్ష్మీతాయారమ్మ-చెన్నారెడ్డి
పి. శశివర్ధనమ్మ-రామకృష్ణారెడ్డి B.E.,

తమ్ముళ్లు: రామకృష్ణారెడ్డి, వెంకట్రామరెడ్డి, కోదండరామరెడ్డి, పట్టాభిరామరెడ్డి

మరియు కుటుంబ సభ్యులు.

(4 పేజీ కొరవ)

జీతం మాత్రం ఇవ్వాలు. రాష్ట్ర ప్రభుత్వం తమకు జీతాలు చెల్లించను వెంటనే గ్రాంటు మంజూరు చేయాలని ఇపాధ్యాయ ఎలు కోర ఎత ఎన్నార ఎ.

1,38,498 మాత్రమే నమోదయ్యారు. ఉదయగిరిలో ,35,067మంది; కావలి లో 1,45,500 : కోవూరులో 1,38,799 : ఆత్మకూరులో 1,62,173, రాపూరులో 1,52,108 : నెల్లూరులో 1,88,163 : సర్వేపల్లిలో 1,48,962 : గూడూరులో 1,55,895 ;సూళ్ళూరుపేటలో 1,36,547 : వెంకటగిరిలో 1,40,417 : మంది ఓటర్లు నమోదైనట్లు తాత్కాలిక ఎన్నికల జాబితా తెలియ జేస్తున్నాయని జిల్లా కలెక్టర్ బుధవారం ప్రకటించారు.

## ఓటర్లు నమోదు చేసే తేది పొడిగింపు

జిల్లాలో 1993 సమగ్ర ఎన్నికల జాబితా తయారు చేసేందుకు ఓటర్లను నమోదు చేసే తేదిని ఈనెల 17 తేది వరకు పొడిగించారు. నమోదు పూర్తి అయిన పిమ్మట డిశంబర్ 7తేది జాబితాలు తయారు చేస్తారు. 8తేది వాటిని ప్రచురిస్తారు. ఆక్షేపణలు ఉన్నవాటిని ఆరోజునుండి 1993 జనవరి 7వతేది వరకు తెలుప వచ్చు. ఫిబ్రవరి 8వ వీటిని విచారిస్తారు. మార్చి8న అవసరమైన ఓటర్ల జాబితా సప్లిమెంటును ముద్రిస్తారు. అనంతరం 9వతేది తుది జాబితా ప్రచురిస్తారని జిల్లా కలెక్టర్ శ్రీ ఎం.సాంబశివరావు ఒక ప్రకటనలో తెలియ జేస్తూ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## అల్లూరులో తక్కువ ఓటర్ల నమోదు

జిల్లాలోని అసెంబ్లీ నియోజక వర్గాలలో అన్నింటి కన్నా అల్లూరు నియోజక వర్గంలో తక్కువమంది ఓటర్లు నమోదయ్యారు. ఈ నెల 9తేదీ వరకు నమోదైన ఓటర్ల సంఖ్య ప్రకారం

## ఉదయగిరి పేదలకు త్వరలో పట్టాలు

ఉదయగిరి మండలంలోని భూమిలేని నిరుపేదలకు నివేశన స్థలాల పట్టాలివ్వనున్నట్లు ఎమ్మార్వో శ్రీ బి. కొండయ్య తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న గ్రామాధికారుల శిక్షణ పూర్తిఅయిన వెంటనే వారికి ఈ పనే అప్పగించనున్నట్లు చెప్పారు. నిత్యావసర వస్తువులు సక్రమంగా పంపిణీ చేసేందుకు సకల చర్యలూ తీసుకొంటున్నట్లు వివరించారు.

## రాపూరు పాత సామాను వేలంలో మోసం?

రాపూరులోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లోని పాత వస్తువులను ఇటీవల ఆ శాఖసంబంధిత అధికారి గుట్టు చప్పుడు లేకుండా వేలం వేసేశాయనిర్వహించారు. వేలం వేసే విషయాన్ని ముందుగా నోటీసు మూలకంగా తెలియచేయలేదు. వార్డన్లు, మేట్రన్‌లకు కూడ ఈ విషయం తెలియదు. నెల్లూరు నుండి వచ్చిన ఈ సంక్షేమ శాఖాధికారి ముందుగా చేసుకొన్న ఒప్పందాల ప్రకారం అక్కడ నుండే కొంత మందిని తీసుకొచ్చి పథకం ప్రకారం పాట పూర్తి చేశారు. 30 వేల రూపాయలు చేసే చేసే వస్తువులను కేవలం 13 వేల 900 రూపాయలకే వేలం వేయడం జరిగింది. రాగి, ఇత్తడి, అల్యూమినియం వస్తువులను అవి ఉన్న బరువు కన్నా తక్కువగా ఉన్నట్లు రికార్డుల్లోకి ఎక్కించారు. అసలు వాటిలో పాల్గొనే వారు డిపాజిట్‌గా వెయ్యి రూపాయలు కట్టాలనే నిబంధన ఉన్నా ఆదివారం పాట నిర్వహించి అధికారి విస్మయపడేలా చేశారు. ఉన్నతాధికార్లు ఈ విషయం విచారించకపోతే జిల్లాలో మరికొన్ని చోట్ల కూడా ఈ అధికారి ఇదే విధంగా చేయడని నమ్మకమేమిటి?

## ట్యూటర్లలకు జీతాలు లేవు

రాపూరులోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లలలో పది, ఏడవ తరగతుల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ యిచ్చే ట్యూటర్లకు గౌరవ పారితోషికం మార్చి నెల నుండి అందడం లేదు. ఈ విషయాన్ని స్థానిక సహాయ సంక్షేమ అధికారిని అడిగినా ప్రయోజనం లేకుండా పోయిందని వాపోతున్నారు. నిరుద్యోగులకు ఇచ్చే నాలుగు రూకల కోసం కూడా ఈ విధంగా తిప్పడం భావ్యమా?

## తుమ్మల తలుపూరు ఆర్థిక సహాయం

సైదాపురం మండలం తుమ్మల తలుపూరు గ్రామంలో ఇటీవల హత్య గావింపబడిన గిరిజన మైనర్ బాలిక ఈగ పెంచలమ్మ కుటుంబానికి జిల్లా కలెక్టర్ 10 వేల రూపాయల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేశారు. జిల్లాలోని వివిధ యానాది సంఘాల అభ్యర్థన మేరకు ఈ సహాయాన్ని ఆయన అందించినట్లు జిల్లా యానాది సంక్షేమ మహిళా మండలి అధ్యక్షురాలు వై. రత్నమ్మ తెలియజేశారు.

## అక్టోబరు నెలకోటా విడుదల

జిల్లాలో అక్టోబర్ నెలకు సంబంధించిన నిత్యావసర సరుకుల కోటాను జాయింట్ కలెక్టర్ శ్రీ సతీష్ చంద్ర విడుదల చేశారు. జిల్లాలో అన్నిమండలాలకు కలిపి 7వేల మెట్రిక్ టన్నుల బియ్యం, రెండు వందల మెట్రిక్ టన్నుల గోధుమలు ఈ నెలలో పంపిణీ చేస్తారు. తెల్ల కార్డు కల్గిన వారికి యథాతథంగా 16కిజీల బియ్యాన్ని సరఫరా చేస్తారు.


## రొయ్యల పెంపకందార్లకు సువర్ణవకాశం

అధిక నాణ్యత, అత్యధిక శక్తి, అంతర్జాతీయ గుర్తింపు పొందిన జపాన్ వారి సాంకేతిక పరిజ్ఞానంతో

హిగాషిమారు ఫీడ్స్(ఇం) లిమిటెడ్, కొచ్చిన్ వారిచే తయారు చేయబడుచున్న "రొయ్యల మేతలు" మా వద్ద లభించుచున్నవి.

నాణ్యమైన "హిగాషి" రొయ్యల మేతలు ఇపుడు ప్రత్యేక తగ్గింపు ధరలలో కొనుగోలు చేయండి అత్యధిక నాణ్యమైన 25 % ప్రొటీన్లుగల హిగాషి ఎక్స్టెన్సివ్ ఫీడ్ 1 కేజీ రూయ 20.80పై లకే (పన్నులు అదనం)

38 ప్రొటీన్లు గల హిగాషి ఇంటెన్సివ్ ఫీడ్ ఒక కేజి 28.60 పైసలకే పన్నులు అదనం

మేము నిర్వహించిన ప్రదర్శనలలో సాధించిన ఫలితాలు

ఎక్స్టెన్సివ్ ఫీడ్ F.C. R. 1 : 1.8 సెమి ఇంటెన్సివ్ ఫీడ్ F.C.R. 1 : 1.4

మరిన్ని వివరాలకు సాంకేతిక సహకారమునకు మరియు మీ ఆర్డర్లకు వెంటనే సంప్రదించండి.



Authorised Distributors:

hfil

M/s. నందకిషోర్ ఏజన్సీస్

6/45, శివాజీ నగర్, సోన్‌హౌస్ పేట, నెల్లూరు - 2,
ఫోన్: 23927, 24197, 23727

Br Ads: phone 29851



## "అంచనాలకందని రీతిలో విశేష ప్రజాదరణ"

సుస్వాగతం

ఈ నెల

**18 తేది**

మీ 'మా'

ప్రథమ డ్రా

అతిధులు: సుమన్, కుమారి దివ్యవాణి

స్థలం:

శ్రీ వెంకటేశ్వర కస్తూరి బా కళాక్షేత్రం, నెల్లూరు

సాయంత్రం : 7 గంటలకు

### ముఖ్యఅతిధులు

- శ్రీ ఆనం రామనారాయణరెడ్డి - మాజీ మంత్రి
- శ్రీ యం. రామమూర్తి, M.A., - పౌరసంబంధశాఖాధికారి
- శ్రీ వి. సుబ్బారావు B.A., - స్పెషల్ డిప్యూటీ కలెక్టర్
- శ్రీ టి. వేణుగోపాల్ B.A., - డివిజనల్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్
- శ్రీ సి. హెచ్. రామమూర్తి -ఎం. ఆర్. ఓ
- శ్రీ టి. ఆనందకుమార్ B.A., - ఛైర్మన్ పార్థసారధి రియల్ ఎస్టేట్స్
- శ్రీ పి. ధనుంజయ రావు - కో ఆర్డినేటర్, పార్థ రియల్ ఎస్టేట్స్
- శ్రీ డి. సుధాకరరావు - ఛార్టర్డ్ అకౌంటెంట్
- శ్రీ వై.టి. నాయుడు - సినీ నిర్మాత

RECORD BREAK IN OUTRATE SALES IN NELLORE HISTORY

పార్థసారధి రియల్ ఎస్టేట్స్

రూమ్. నెం. 5, సి. బ్లాక్(మిడ్డెస్పైస్)సాయి కృష్ణ కాంప్లెక్స్,
జొన్నలగడ్డ వారి వీధి, నెల్లూరు – 1


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET Printing at Nayagara Books (Pvt) Ltd.